

సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

సీఎం సహాయ నిధి మంజూరు పత్రం అందజేత

హైదర్‌నగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడకు చెందిన రమేష్‌బాబు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో అతనికి రూ.1.50 లక్షల మంజూరు పత్రాలను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గురువారం లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో పూజలు

హైదర్‌నగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఎన్టీఆర్‌నగర్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ నిర్మించిన షిర్డీ సాయి బాబా ఆలయంలో గురువారం కార్పొరేటర్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగేష్‌గౌడ్, భాగ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, వాసుదేవరావు, కార్తీక్, వినీత్, భారత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న కార్పొరేటర్

మురికి కూపంలా చెరువులు

- ఐదేళ్లుగా నత్తనడకన అభివృద్ధి పనులు
- న్యాయపరమైన వివాదాలతోనే జాప్యం అంటున్న అధికారులు
- పటేల్, గంగారం చెరువుల్లో అడుగంటుతున్న నీరు
- త్వరగా పనులు పూర్తి చేయాలని ప్రజల డిమాండ్



సుందరీకరణ పనుల జాప్యంతో చెత్తాచెదారంతో మురికికూపంలా మారిన పటేల్‌చెరువు

మియాపూర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు సాగు, తాగునీటితో కళకళలాడిన చెరువులు నేడు క్రికెట్ మైదానాన్ని తలపిస్తు అభివృద్ధికి ఆమడ దూరంలో వెలవెలబోతున్నాయి. వాస్తవానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిషన్ కాకతీయ చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులతో కొంతవరకు చెరువులు జలశాయాలతో కళకళలాడాయి. కానీ చెరువు సుందరీకణ. అభివృద్ధి పనులతో చేపట్టిన ఇక్కడి చెరువులు మాత్రం చెత్తా చెదారానికి డపింగ్ యార్డులా, మురికి నీటికి అవాసాలుగా మారాయి. ఐదేళ్లుగా సుందరీకరణ పనుల జాప్యంతో ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. గోలుసు కట్టు చెరువులకు ప్రసిద్ధిగాంచిన శేరిలింగంపల్లిలో మియాపూర్ 9వ నంబర్ జాతీయ రహదారికి అనుకుని ఉన్న మియాపూర్‌లోని పటేల్‌చెరువు, గంగారంలోని పెద్దచెరువు రెండు ఐదేళ్ల క్రితం మిషన్ కాకతీయ నిధులు వెచ్చించి సుందరీకరణ పనులు చేపట్టారు. రెండు చెరువులు కలిపి 150కి పైగా విస్తీర్ణంలో ఉన్నపటికి ఇప్పటికే రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబ్జాలతో సగానికి పైగా కనుమరుగయ్యాయి. ఇటీవల కొత్తగా వచ్చిన హైడ్రా ఇక్కడ అక్రమ నిర్మాణాలకు నోటీసుల ఇవ్వడమే కాకుండా ఇచ్చిన 80 అనుమతులు కూడా రద్దు చేసింది. చెరువుకట్ట అభివృద్ధి పనులు, వాకింగ్ ట్రాక్‌లు పూర్తయినప్పటికి చెరువుకు పటేల్ చెరువు పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో సీవరేజీ ప్లాంట్ నిర్మాణం పూర్తైనపట్టికీ ఔట్‌లెట్ కలపడానికి జాప్యం జరగడం, మురుగునీటిని పంపే కాల్వ నిర్మాణాలు పూర్తికాకపోవడం, చెరువులో ఉన్న గుర్రపుడెక్కను పలుమార్లు తొలగించినపట్టికి మళ్లీ చెరువును గుర్రపు డెక్క ముంచేసి మళ్లీ చెత్త డంపింగ్ యార్డులుగా చెరువులు మారాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలు సైతం ఈ చెరువులను నింపలేకపోయాయి. అన్ని చెరువులు అండమాన్‌గా మారిన ఈ చెరువుల మాత్రం మురికి కూపాలుగా మారాయి. ఇప్పటికే ఈ చెరువుచుట్టు ఉన్నకాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, బస్తీలు చెరువులో నీరు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటుకు పోతున్నాయని పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు.

మరోపక్క చెరువు సుందరీకరణ పనులపై ఇప్పటికే పలుమార్లు న్యాయపరమైన విబేధాలు త్వరగా తేల్చాలని ఎమ్మెల్యే గాంధీ అనేక సమావేశాలు ఏర్పాటు చెప్పిన ఫలితం లేకపోయింది. ఇక్కడి చెరువులు ఆక్రమణలకు గురవుతున్నాయి.

ఇప్పటికైనా చెరువులను సుందరీకరించి ఆహ్లాదకరమైన వాతావరణం అందించిన కాలనీల వాసులు అధికారులను కోరుతున్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

- మండల వైద్యాధికారి డాక్టర్ అన్నపూర్ణ



గచ్చిబౌలి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి మండల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు శేరిలింగంపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ అన్నపూర్ణ. జనాభా పరంగా దాదాపు జంటనగరాల్లోనే అతి పెద్ద మండలం, అధిక జనాభా ఉన్న శేరిలింగంపల్లిలో వైద్య సేవలు అందించడంలో ముందుంటున్నారు. ఇక్కడికి బదిలీపై వచ్చిన రెండు నెలల్లోనే ప్రజల మన్ననలు పొందడం అభినందనీయం. గురువారం ఆంధ్రజ్యోతి ఆమెతో ప్రత్యేక ఇంటర్వ్యూ నిర్వహించింది.

ఈ ముఖాముఖి...

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిసరాల పరిశుభ్రత కనిపించడంలేదు?

అది నేను అంగీకరిస్తాను. పారిశుధ్యంలో కొంత వెనుకబడి ఉన్నాం. జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఆస్పత్రి పరిసరాలు శుభ్రపరచడంలో కొంత నిర్లక్ష్యం చేస్తున్నారు. తాను వచ్చిన తక్కువ సమయంలోనే ఆస్పత్రిని శుభ్రంగా ఉంచేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా.

వైద్యులు సమయ పాలన పాటించడం లేదని ప్రజల్లో ఆరోపణ ఉంది?

అది కేవలం అపోహ మాత్రమే అందరూ సమయానికి వస్తున్నారు. కొన్నిసార్లు అధికారుల ఆదేశాల మేరకు వేరే చోటికి వెళ్లాల్సి వస్తుంది.

గతంలో ఆరోగ్య కేంద్రంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగేవి ప్రస్తుతం జరగడం లేదు కారణం?

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తగిన సదుపాయాలు లేక కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిలిపివేయడం జరిగింది. క్యాంపు ఉన్నప్పుడు వందల్లో వస్తున్నారు. వారికి సదుపాయాలు లేకపోవడంతో ఆపరేషన్లు నిలిపివేయడం జరిగింది. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకే ఈ విధంగా చేశాము.

ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తామని ప్రకటించారు. కానీ చేయక పోవడానికి కారణం?

తమ వద్ద అవసరమైన వారికి అన్ని రకాల పరీక్షలు చేస్తున్నాం. శాంపిల్ తీసుకున్న మరుసటి రోజు ఫలితాలను వారి ఫోన్‌లకు పంపడం జరుగుతుంది.

బస్తీ దవాఖానాల్లో మందుల కొరత ఉందని ఆరోపణ ఉంది?

మండలం పరిధిలో మొత్తం 12 బస్తీ దవాఖానాలు ఉన్నాయి. అన్ని దవాఖానాలకు కావాల్సిన మందుల సరఫరా చక్కగా జరుగుతుంది. ముందులు లేవనేది కేవలం అపోహ, తప్పుడు ప్రచారం మాత్రమే.

ఎంతమందికి రోజు ఓపీ సేవలు అందిస్తున్నారు?

ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓపీ ఉంటుంది. 300 నుంచి 400 మంది వరకు ఓపీ సేవలు అందిస్తున్నాం. డెలవరీ కేసులు కూడా తీసుకుంటున్నాం. ఇక్కడ సౌకర్యాలు లేకపోవడంతో డెలవరీ అయిన మరుసటి రోజు డిచార్జ్ చేస్తున్నాం. ఇక్కడి సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమౌతుందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై అధికారులతో మాట్లాడారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఫుట్‌పాత్‌ల ఆక్రమణలు తొలగించాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై పాదచారులకు ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యమైన చౌరస్తాలను సుందరీకరించాలన్నారు. మరికొన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, అవసరమయితే సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి నిధుల మంజూరీకి కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని మంజీర పైపు లైను రోడ్డు పనులు త్వ రగా చేపట్టాలని, చందానగర్- అమీన్‌పూర్ రోడ్డు విస్తర్ణ ణ పనులు పూర్తిచేయాలని, గంగారం హనుమాన్ దేవాలయం నుంచి అపర్ణవరకు ఉన్న లింకు రోడ్డు పనులు ప్రారంభించాలని, లింకు రోడ్డు పనులు పూర్తిచేయాలని సూచించారు.

నియోజకవర్గంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను కోరారు. మురుగు నీరు రోడ్లపై ప్రవహించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని, ఆయా కాలనీలో విద్యుత్ సమస్యలపై శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో డీసీపీ జయరాంరెడ్డి, మకుందారెడ్డి, మోహన్‌రెడ్డి, సురేష్, శేరిలింగంపల్లి రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, పోలీస్, ట్రాఫిక్, బయోడైవర్సిటీ, విద్యుత్ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

జడ్సీతో ఎమ్మెల్యే గాంధీ సమావేశం

హైదర్‌నగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్‌తో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గురువారం సమావేశమయ్యారు. వివేకానందనగర్, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు, అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలివ్వాలని కోరారు. దీనికి జడ్సీ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



పతకంతో శివాని

స్విమ్మర్ శివానికు స్వర్ణం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): స్పోర్ట్స్ ఫర్ ఆల్ (ఎస్ఎఫ్ఏ) చాంపియన్‌షిప్‌లో బాలికల అండర్-14 స్విమ్మింగ్ పోటీల్లో కర్రా శివాని పసిడి పతకంతో మెరిసింది. గురువారం గచ్చిబౌలి స్విమ్మింగ్ స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో బటర్‌ఫ్లయ్ విభాగంలో శివాని (జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్) ప్రథమ స్థానంలో నిలిచింది. వాలీబాల్ బాలుర అండర్-12 పోటీల్లో విజ్డాన్స్ స్కూల్ ట్రోఫీ కైవసం చేసుకుంది. బాలుర 100 మీటర్ల ఫ్రీస్టయిల్ ఈత పోటీల్లో జోర్డాన్ డొమినిక్ (సేజ్ ఇంటర్నేషనల్ స్కూల్) స్వర్ణం సాధించాడు.

ప్రాజెక్టుల గేట్లను ఎప్పటికప్పుడు గమనించాలి

- కన్నయ్యనాయుడు



ప్రముఖ నీటిపారుదల రంగనిపుణుడు కన్నయ్యనాయుడిని సన్మానిస్తున్న ఇంజనీర్లు

రాయదుర్గం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): సాగునీటి ద్వారా పంటలను పండించడానికి, బీడుపడిన నేలలను సస్యశ్యామలం చేయడానికి నీటి పారుదల ప్రాజెక్టులు సహాపడతాయని సుప్రసిద్ధ ఇంజనీర్ కన్నయ్యనాయుడు అన్నారు. గురువారం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాలలో నిర్వహించిన వర్క్‌షాపులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్య తరహా, చిన్న తరహా ప్రాజెక్టులతో కోట్లాది ఎకరాల భూములు సస్యశ్యామలం అవుతున్నా ఆనకట్ట ఎత్తు కంటే నీటి స్థాయి పెరిగినప్పుడు వరదలు సంభవిస్తాయి. ఈ ప్రమాదాలను ఎదుర్కొవడానికి ప్రతి డ్యామ్‌కు స్పిల్‌వే గేట్లను బిగించడం జరుగుతుందన్నారు. నీటి మట్టాలను నియంత్రించడంలో ఈ గేట్లు ఉపయోగపడతాయని వివరించారు. గేట్లకు ఎప్పటికప్పుడు మరమ్మతులు అవసరమని, భయంకరమైన వరదలు వచ్చినప్పుడు గేట్లు కొనిసార్ల తెరుచుకోవని, మరికొన్ని సార్లు వరద తాకిడికి గేట్లు కొట్టుకు పోతాయని తెలిపారు. ఇటీవల తుంగభద్ర గేటు కొట్టుకుపోవడం అందరిని ఆందోళనకు గురిచేసిందన్నారు. పలువురు ఇంజనీర్లు సందేహాలను ఆయన నివృత్తి చేశారు. తమిళనాడులోని కావేరి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు, తిరువనంతపురం చీఫ్ ఇంజనీరింగ్ అధికారులు, కర్ణాటక, చండీగఢ్‌లకు చెందిన వివిధ నీటి పారుదల శాఖలకు చెందిన ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జిలో నిలిచిన నీరు

- రాకపోకలు బంద్
- పట్టించుకోని అధికారులు




చందానగర్ అండర్ బ్రిడ్జిని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మారబోయిన రవియాదవ్

చందానగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రయత్నం చేయ్యడంలేదని శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు మారబోయిన రవియాదవ్ అన్నారు. లింగంపల్లి, చందానగర్ రైల్వే అండర్ బ్రిడ్జిలను గురువారం పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు నీరు చందనగర్ రైల్వే అండర్ బ్రిడ్జి నిండిపోయింది. దీంతో ఐదు నెలల నుంచి పాపిరెడ్డికాలనీ, సందయ్యనగర్, రాజీవ్ గృహకల్ప, స్వగృహ వాసులు చందానగర్ వెళ్లాలంటే లింగంపల్లి అండర్ బ్రిడ్జి నుంచి వెళ్లాల్సి వస్తుందన్నారు. లింగంపల్లి అండర్‌బ్రిడ్జి కూడా అర్థాంతరంగా పనులు నిలిచిపోవడంతో వివిధ కాలనీ వాసులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఐదు నెలల నుంచి చందానగర్ అండర్ బ్రిడ్జిలో నిండిపోయిన నీటిని తొలగించేందుకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమయం లేదా అని ప్రశ్నించారు. ప్రజలు సమస్యలతో సతమతం అవుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. లింగంపల్లి అండర్ బ్రిడ్జి పనులు నిలిచిపోవడంతో రాకపోకల సమయంలో గంటల తరబడి వాహనదారులు నిరీక్షించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెగిన చేతి మణికట్టును తిరిగి అమర్చిన యశోద ఆస్పత్రి వైద్యులు



వివరాలను వెల్లడిస్తున్న యశోద ఆస్పత్రి వైద్యులు, చిత్రంలో రామ్‌సేవక్



తెగిపోయిన చేయి

మేడ్చల్ టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో ప్రమాదవశాతు కార్మికుడి చేయి తెగి కిందపడింది. యశోద ఆస్పత్రి వైద్యులు అరుదైన చికిత్స చేసి తెగిపోయిన చేతిని తిరిగి అమర్చారు. అందుకు సంబంధించిన వివరాలను మేడ్చల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద ఆస్పత్రి వైద్యులు గురువారం వెల్లడించారు. తుర్కపల్లి సమీపంలోని ప్రైవేటు పరిశ్రమలో రామ్‌సేవక్(21) కార్మికుడిగా పనిచేస్తున్నాడు. సెప్టెంబర్ 24న పరిశ్రమలో పనిచేస్తుండగా ప్రమాదవశాతు అతడి చేతి మణికట్టు తెగి కిందపడింది. యాజమాన్యం సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తీసుకొచ్చారు. ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ జమ్ముల, ఎస్.శ్రీనివాస్, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ బ్రిజేష్ కిడియూర్, అనస్థీయా డాక్టర్ ప్రతీక్, డాక్టర్ అలీం బృందం దాదాపు 12 గంటలు చికిత్స చేసి తెగిపోయిన చేతిని అతికించారు. కార్యక్రమంలో శస్త్రచికిత్స చేయించుకున్న రామ్‌సేవక్‌తో పాటు యశోద ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడిగా కృష్ణ



హైదర్‌నగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా జి.కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాప్రాలోని సీపీఐ పార్టీ ఆఫీసులో గురువారం బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్-మల్కాజిరి జిల్లా మహాసభ నిర్వహించారు. కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బీసీ హక్కుల సాధనసమితి రాష్ట్ర ఇన్‌చార్జి ఎన్.బాలమల్లేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో కృష్ణను మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.

పారామెడికల్ డిప్లామా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పారామెడికల్ కాలేజీల్లో పారామెడికల్ డిప్లొమా కోర్సుల అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చునని, అన్ని సర్టిఫికెట్లు జతపరిచి రూ.100 నగదు చెల్లించి ప్యాట్నీ సెంటర్‌లోని హరిహర కళాభవన్ 4వ అంతస్తులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. తెలంగాణ మెడికల్ బోర్డు వెబ్‌సైట్ www.tgpmb.telangana.gov.in నుంచి దరఖాస్తులను పొందవచ్చునని, వీటిని ఈనెల 30వ తేదీలోగా సమర్పించాలని కోరారు.

మద్యం మత్తులో పోలీసులపై దాడి

ముగ్గురు యువకుల అరెస్ట్

బంజారాహిల్స్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో పోలీసులపై దాడి చేసిన ముగ్గురు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్ పోలీస్ కానిస్టేబుల్ రాజు, హోంగార్డు శేఖర్ ఈనెల 23న అర్ధరాత్రి శాలివాహన నగర్‌లో విధినిర్వహణలో ఉన్నారు. అదే సమయంలో కార్తీక్, అశోక్ అనే అన్న దమ్ములతోపాటు వారి స్నేహితుడు మోహన్ పీకల దాకా మద్యం తాగి రోడ్డుపై తిరుగుతున్నారు. వీరిని చూసిన పోలీసులు ఈ సమయంలో ఇక్కడ ఏం చేస్తున్నారని ప్రశ్నించి ఇంటికి వెళ్లండి అంటూ సూచించారు. అయితే మద్యం మత్తులో ఉన్న ముగ్గురు ఆగ్రహంతో ఊగిపోతూ పోలీసులపై తిరగబడ్డారు. అయినా పోలీసులు ఓపికగా ముగ్గురినీ ఇంటికి పంపించేందుకు ప్రయత్నించగా తీవ్రంగా దాడి చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు ముగ్గురినీ అదుపులోకి తీసుకొని విచారించారు. కార్తీక్ డీజే ప్లేయర్ కాగా అశోక్, మోహన్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌లు. వీరిపై పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న ఆలయ బ్రహ్మోత్సవాలు



స్వామివారికి క్షీరాభిషేకం చేస్తున్న అర్చకులు

చందానగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): చందానగర్ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు రెండో రోజు గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం స్వామివారికి పల్లకిసేవ కొనసాగింది. పులిపాటి రాజేందర్‌కుటుంబ సభ్యులు వేంకటేశ్వరస్వామికి రూ.1.26 కోట్లతో తయారు చేయించిన బంగారు ఆభరణాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చక బృందం ఉన్నారు.

ఈషా హోం స్కూల్‌పై ఆరోపణలను ఖండిస్తున్నాం

- విద్యార్థుల తల్లిదండ్రులు

పంజాగుట్ట, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కోయంబత్తూరులోని ఈషా ఫౌండేషన్, హోంస్కూల్‌లో చదువుతోపాటు సంస్కారం నేర్పుతున్నారని ఈషా హోంస్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు. గతంలో హోంస్కూల్‌లో స్వచ్ఛంద ఉపాధ్యాయురాలిగా పనిచేసిన మహిళ చేసిన ఆరోపణలు అవాస్తవమని, వాటిని ఖండిస్తున్నామని చెప్పారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు జె.రాధిక, జీవీ.వినోద్, వంశీ, వి.రాధిక, పరిమళ తదితరులు మాట్లాడారు. తమ పిల్లలు చదువుతో పాటు సంస్కారం, ఆటలు, యోగా నేర్చుకుంటున్నారని అన్నారు. 2024లో ఓ స్వచ్ఛంద ఉపాధ్యాయురాలిని యాజమాన్యం విధుల నుంచి తొలగించడంతోనే ఆమె లేనిపోని ఆరోపణలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆమె హోంస్కూల్‌పై ఆరోపణలు చేయడంతో తమను బంధువులు, స్నేహితులు వాటి గురించి అడుగుతున్నారని, ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు, రేపు ఏఎన్ఎం అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాల, గిరిజన వసతి గృహాల్లో ఏఎన్ఎం (ఔట్ సోర్సింగ్) పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సర్టిఫికెట్లను ఈ నెల 25, 26 తేదీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో పరిశీలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గత ఏడాది హైదరాబాద్ జిల్లాలోని గిరిజన వసతి గృహాల్లో ఏఎన్ఎం పోస్టులపై ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు మాత్రమే హాజరు కావాలన్నారు. అభ్యర్థుల నివాసం, విద్యార్హతలు తదితర సర్టిఫికెట్స్ ఒరిజినల్, జిరాక్స్ కాపీలను తీసుకురావాలని సూచించారు.

బాలానగర్ సీఐకి సత్కారం



సీఐకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కార్పొరేటర్లు రవీందర్‌రెడ్డి, సతీష్‌గౌడ్

బాలానగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): బాలానగర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింహరాజును బాలానగర్, ఫతేనగర్ కార్పొరేటర్లు ఆవుల రవీందర్‌రెడ్డి, పండాలసతీష్‌గౌడ్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సీఐని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ప్రధానకార్యదర్శి మహ్మద్ ఖాజ, బాబ, నర్రాదేవేందర్‌రెడ్డి, నాగేందర్‌గౌడ్, వెంకటాచారి, ఎం.సుధాకర్, నాగరాజుగౌడ్, గౌతమ్, ఫతేనగర్ నుంచి సురేందర్ నాయుడు, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో...

బాలానగర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింహ్మరాజును హిందుస్థాన్ ఏరోనాటికల్స్ లిమిటెడ్(హెచ్ఏఎల్) కార్మిక నాయకులు గురువారం మద్యార పూర్వకంగా కలిశారు.

ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ కర్క నాగరాజు ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటపతి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పోలేపల్లి శ్రీకాంత్, వర్కర్స్ యూనియన్ కోశాధికారి కూతాడి కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగార్జున తదితరులు సీఐని శాలువాతో సత్కరించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి టెలిఫోన్ ఎక్సేంజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. టెలిఫోన్ ఎక్సేంజ్ క్వార్టర్స్‌లో తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.



ఉపకమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

అభివృద్ధికి సహకరించండి


- కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

గచ్చిబౌలి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, ఉప కమిషనర్ ముకుందరెడ్డిని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి కలిసి వినతి పత్రాలు అందజేశారు. గచ్చిబౌలి డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తిచేయడంతో పాటు మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని జడ్సీని కోరారు. వర్షాలకు రోడ్లు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రోడ్లు మరమ్మతులు చేయాలని కార్పొరేటర్ కోరారు.

తమ్ముడి భార్యతో అన్న అసభ్యప్రవర్తన

బంజారాహిల్స్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): తమ్ముడి భార్యతో అసభ్యంగా ప్రవర్తించిన అన్నపై కేసు నమోదైంది. బంజారాహిల్స్ ఫస్ట్‌ల్యాన్సర్‌లో నివాసముండే మహ్మద్‌కు కొద్ది కాలం క్రితం ఓ మహిళతో వివాహం జరిగింది. కాగా వీరితోనే ఉంటున్న మహ్మద్ అన్న మహ్మద్ పాషా ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించడం మొదలు పెట్టాడు. హెచ్చరించినా మారలేదు. బాధితురాలి ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం



చందానగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చందానగర్ నల్లగండ్ల ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద ఓ మహిళ పడివుండటంతో స్థానికులు 108కు, పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హౌసింగ్‌బోర్డు స్థలాలకు భద్రత

- అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ థర్డ్‌పార్టీ రిజిస్ట్రేషన్ చేస్తాం
- టీజీహెచ్‌బీ పశ్చిమ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కలపాల కిరణ్‌బాబు



ముఖాముఖి

టీజీహెచ్‌బీ (తెలంగాణ హౌసింగ్ బోర్డు) పశ్చిమ డివిజన్ పరిధిలో స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నారు. హౌసింగ్‌బోర్డు పరిధిలో 82 ఎకరాలు, దిల్ భూములు 140 ఎకరాలు ఖాళీగా ఉన్నట్టు డీజీపీఎస్ సర్వే ద్వారా గుర్తించి వాటి చుట్టూ ప్రహరీ నిర్మించే పనిలో నిమగ్నమయ్యారు. స్థలాలు కబ్జాదారుల నుంచి రక్షించేందుకు ప్రహరీ, సెక్యూరిటీ సిబ్బంది, సీసీ కెమెరాల ద్వారా నిఘాపెట్టి వాటి జోలికి వెళ్తే కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ థర్డ్ పార్టీ రిజిస్ట్రేషన్లు చేసేందుకు క్షేత్రస్థాయిలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నోటీసులు ఇచ్చి మరీ అవగాహన కల్పిస్తున్నారు. గురువారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో టీజీహెచ్‌బీ వెస్ట్రన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కలపాల కిరణ్‌బాబు పలు విషయాలను వెల్లడించారు.

- కేపీ హెచ్‌బీకాలనీ, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి)

హౌసింగ్‌బోర్డు, దిల్ భూములకు రక్షణ ఏది ?

మా పరిధిలో హౌసింగ్‌బోర్డుకు 82 ఎకరాలు, దిల్‌కు సంబంధించి 140 ఎకరాలు ఖాళీగా ఉన్నాయి. ఎక్కడైతే కబ్జాకు గురవుతున్నాయో గుర్తించి సుమారు 35 ప్రాంతాల్లో హెచ్‌బీకి రూ. 3.5 కోట్లు, దిల్‌కు రూ. 1.56 కోట్ల నిధులతో ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. కైత్లాపూర్ ప్రాంతంలో ఇప్పటికే పనులు ప్రారంభించాం. నాలుగోఫేజ్, ఏడో ఫేజ్‌లలో కూడా అన్యాక్రాంతం కాకుండా స్థలాల్లో ఉన్న వాటిని తొలగించి అదుపులోకి తీసుకొని ప్రహరీ నిర్మిస్తాం. మూడోఫేజ్ ఈసేవా రోడ్డులో మంజీరా కన్‌స్ట్రక్షన్‌కు ఇచ్చిన ఆ స్థలాన్ని మాకు అప్పగించాలని కోరతాం. అక్కడ ఉన్న డబ్బాలను తొలగించి ఇచ్చేబాధ్యత మంజీరా కన్‌స్ట్రక్షన్స్ నిర్వాహకులదే. ఇప్పటికే సెక్యూరిటీ సిబ్బంది ఉండగా.. త్వరలోనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసే యోచనలో ఉన్నాం.

నో లాస్.. నో ప్రాఫిట్ కింద నిర్మించిన ఫ్లాట్స్‌కు థర్డ్ పార్టీ రిజిస్ట్రేషన్ల సంగతేంటి ?

పేదలకు ప్రభుత్వం సొంతింటి కల నెరవేర్చేందుకు హౌసింగ్‌బోర్డును ఏర్పాటు చేసి నో లాస్ నో ప్రాఫిట్ కింద రైతుల వద్ద స్థలాలు (పొలాలు) కొనుగోలు చేసి వాటిలో ఇళ్లు నిర్మించి ఇచ్చాం. తొలుత 30శాతం కట్టిన వారు తర్వాత 15 సంవత్సరాల పాటు ప్రతి మూడు నెలలకు ఓ కిస్తీ కడితే తర్వాత వారిపేరు మీద రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది. థర్డ్ పార్టీ రిజిస్ట్రేషన్ల కోసం 700మందిని గుర్తించి నాలుగు రోజులుగా మా దగ్గర ఉన్న అడ్రస్‌ల ఆధారంగా ఇంటింటికీ సిబ్బందిని పంపించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెబుతున్నాం. ఇక్కడ కాకుండా వేరే ప్రాంతంలో నివాసం ఉన్న అడ్రస్‌కు మాత్రం రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసులు జారీ చేస్తున్నాం.

ఎస్ఎఫ్ఎస్ కింద నిర్మించిన ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్ ఎలా?

ఎస్ఎఫ్ఎస్ (సెల్ఫ్ ఫైనాన్స్ స్కీం) కింద నిర్మించిన ఫ్లాట్స్ కూడా నో లాస్ నో ప్రాఫిట్ కిందనే పరిగణించాం. కాకపోతే ఇక్కడ ప్రైవేట్ బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీల వద్ద లోన్ తీసుకొని మాకు ఒకటేసారి పేమెంట్ చేస్తే వారికి వెంటనే రిజిస్ట్రేషన్ చేస్తున్నాం. ఇంకా కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్ ఎల్ఐజీ వెంచర్-2లో వన్ అండ్ టూ బెడ్‌రూమ్స్ ఫ్లాట్స్ -17, అలాగే కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్ మసీద్ ఎదురుగా నిర్మించిన సంపూర్ణంలో-09, చందానగర్ సిద్ధి ఫ్లాట్స్-05 త్వరలోనే పేపర్ నోటిఫికేషన్ ద్వారా వేలం వేసి అమ్మే యోచనలో ఉన్నాం. ఇక్కడ కూడా థర్డ్‌పార్టీ కింద ఎవరైనా రిజిస్ట్రేషన్ కావాలంటే మమ్మల్ని సంప్రదించొచ్చు.

హౌసింగ్‌బోర్డు స్థలాలను అప్పగించేదెప్పుడు?

నివాస సముదాయాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజాప్రయోజనాల దృష్ట్యా ఉన్న 10శాతం స్థలాలను తీసుకోమని జీహెచ్ఎంసీకి నివేదించాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు కేపీహెచ్‌బీ రమ్యగ్రౌండ్‌ను ప్రభుత్వ స్కూల్ భవనం కోసం డీఈవోకి లెటర్ ఇచ్చాం. తొమ్మిదోఫేజ్, మలేషియన్ టౌన్‌షిప్ పక్కన ఉన్న స్థలాలను పార్కులు, మైదానాల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జీహెచ్ఎంసీకి అప్పగించాం. ఆయా స్థలాల్లో హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో అభివృద్ధి జరగబోతుంది. ఐదోఫేజ్‌లో గతంలోనే హాస్పిటల్ కోసం లే అవుట్‌లో ఇచ్చిన ప్రకారం ఆ స్థలాన్ని ప్రభుత్వం తీసుకుంది.

ఈఫైలింగ్ వల్ల ప్రయోజనం ఏంటి ? ప్రజలకు మీరిచ్చే సందేశం ఏంటి ?

ప్రభుత్వ స్థలాలను కాపాడటం మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఎక్కడైనా కబ్జాకు గురవుతున్నా లేదా కార్యకలాపాలు సాగిస్తున్నా వెంటనే మా దృష్టికి తేవచ్చు. హౌసింగ్ బోర్డులో ప్రతి ఫైలు డిజిటల్ రూపంలో ఈఫైలింగ్ చేస్తున్నాం. అన్నీ ఫైళ్లు భద్రంగా ఉండడమే కాదు.. ఎప్పుడు కావాలంటే అప్పుడు వాటిని పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవచ్చు. స్థలాల పరిరక్షణ లేదా రిజిస్ట్రేషన్ల విషయంలో ఎటువంటి సందేహం ఉన్నా తొలుత ఏఈవోను సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చు. అక్కడ మీకు పరిష్కారం లభించకుంటే అన్నీ పనిదినాల్లో నన్ను నేరుగా కలిసి మీ సమస్యకు పరిష్కారం కోరవచ్చు.

వెలుగుల ప్రమిదలు సిద్ధం

- ఆకట్టుకుంటున్న టెర్రకోట మట్టి బొమ్మలు-డెకరేషన్ సామగ్రి



కూకట్‌పల్లిలో అమ్మకానికి ఉంచిన మట్టి ప్రమిదలు



మట్టి ప్రమిదలను కొనుగోలు చేస్తున్న మహిళలు

బాలానగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): దసరా వేడుకలు ముగిశాయి. నగరంలో దీపావళి సందడి మొదలైంది. పండుగ వేళ ఇంటి ముందు వెలుగులు విరజిమ్మే ప్రమిదలు నగరంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. విభిన్న రూపాల్లో కళాకారుల సృజనకు, నగరవాసుల అభిరుచికి అద్దం పడుతూ రంగు రంగుల ప్రమిదలు మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. కలకత్తా, గోరఖ్‌పూర్, మహారాష్ట్ర, టెర్రకోట తదితర ప్రాంతాల్లో మట్టితో తయారు చేసిన ప్రమిదలను వ్యాపారులు తెచ్చి విక్రయిస్తున్నారు. మియాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్, ఎల్బీనగర్ తదితర ప్రాంతాల్లో రహదారుల వెంట కొలువైన దీపావళి ప్రమిదలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కొనుగోలుదారులతో శివారు ప్రాంతాల్లో దీపావళి సందడి నెలకొంది.

అధిక సంఖ్యలో కొనుగోలు..

మట్టి ప్రమిదలతో పాటు రాజస్థానీ టెర్రకోట అందాలు నగర వాసులను ఆకట్టుకుంటున్నాయి. కోల్‌కత్తా కళాకారుల చేతిలో రూపుదిద్దుకున్న ఈ బొమ్మలు నగరంలో పెద్ద సంఖ్యలో అమ్ముడుపోతున్నాయి. పొద్దు తిరుగుడుపువ్వు, గణేషుడు, సూరజ్, ఓంకారం, పత్ర వినాయకుడు, ఏనుగు కమలం చాంద్, గులాబీ, కమలం, వినాయకుడు లక్ష్మీలతో పాంచ్ దీప్, పురివిప్పిన మయూరం వంటి బొమ్మలను మహిళలు కొనుగోలు చేస్తున్నారు. రూ.100నుంచి రూ. 2వేల వరకు ధరల శ్రేణిలో ఈ బొమ్మలు లభిస్తున్నాయి.

నెల ముందు నుంచే అమ్మకాలు



దీపావళికి నెల రోజుల ముందునుంచే మట్టి ప్రమిదలను కోల్‌కత్తా నుంచి తెప్పించుకుని ఉంచుతాం. దసరా తర్వాత అమ్మకాలు మొదలు పెడతాం. ప్రమిదలను డజన్ లెక్కన విక్రయిస్తాం. డిజైన్‌లను బట్టి కొన్నింటిని వందకు డజన్ లెక్కన అమ్మితే మరికొన్నింటిని రూ.150, రూ. 200లకు విక్రయిస్తున్నాం.

- జ్యాలేలాం, మియాపూర్ (గోరఖ్‌పూర్‌కు చెందిన చిరు వ్యాపారి)

గతంతో పోల్చుకుంటే వ్యాపారం తక్కువే



గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది వ్యాపారం డల్‌గానే ఉండేలా కనిపిస్తోంది. చాలా మంది కుటుంబ సభ్యులు తమకు నచ్చిన డిజైన్లను ఆన్‌లైన్‌లో తెప్పించు కుంటున్నారు. మట్టి ప్రమిదల ప్రాముఖ్యత తెలిసినవారే మట్టి ప్రమిదలను కొనేందుకు దుకాణాల వద్దకు వస్తున్నారు. మరికొందరు పాత వాటినే శుభ్రం చేసుకుని వాడుకుంటున్నారు.

- బుద్దారామ్, కేపీహెచ్‌బీ(రాజస్థానీ కళాకారుడు)



కూకట్‌పల్లి రైతు బజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ,అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిల్లో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ. 35, వంకాయ రూ. 40, బెండకాయ రూ. 65, పచ్చి మిర్చి రూ. 35, బజ్జి మిర్చి రూ. 70, కాకరకాయ రూ. 38, బీరకాయ రూ. 55, క్యాబేజీ రూ.23, బీన్స్ రూ. 105, క్యారెట్ రూ. 45, గోబి పువ్వు రూ. 23, దొండకాయ రూ. 35, చిక్కుడు కాయ రూ. 80, గోరు చిక్కుడు రూ. 50, బీట్‌రూట్ రూ. 31, క్యాప్సికం రూ. 70, ఆలుగడ్డ రూ. 37, కీర రూ. 24, దోసకాయ రూ. 35, సొరకాయ రూ. 25, పొట్లకాయ రూ. 20, కంద రూ. 65, ఉల్లిపొరక రూ. 55, ఉల్లి గడ్డ రూ. 50, మామిడి కాయ రూ. 15-20, అరటికాయ రూ. 8-9, చామగడ్డ రూ. 40, ముల్లంగి రూ. 4-5, చిలగడ దుంప రూ. 40, గుమ్మడికాయ రూ. 30, నిమ్మకాయలు రూ. 50-60, మునగ కాయలు రూ. 8-10, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ. 40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ. 160, వెల్లుల్లి రూ.380, చింతపండు రూ.140, పండు మిర్చి రూ. 80, ఉసిరి రూ.120, కరివేపాకు రూ.70, పర్వల్ రూ.40, పల్లికాయ రూ. 65, లోబా రూ.40, ఆ కాకరకాయ రూ. 120పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఎంఎస్ఎంఈడీలో ముగిసిన ఎగ్జిబిషన్, ట్రేడ్ ఫెయిర్



ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేస్తున్న జాయింట్ డైరెక్టర్ విజయ్‌కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్లు

బాలానగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): మైక్రోస్మాల్, మీడియం ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలోని సంస్థ ఆవరణలో ఏర్పాటు చేసిన విశ్వకర్మ స్కీం మూడు రోజుల ఎగ్జిబిషన్, ట్రేడ్‌ఫెయిర్ ముగిసింది. ఎగ్జిబిషన్‌లో 62 స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేతివృత్తి, హస్త కళాకారులు తమ సంస్థలో తయారు చేసిన వస్తువులను ప్రదర్శనలో పెట్టారు. ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న వారికి ఎంఎస్ఎంఈడీ ఇన్‌చార్జి, జాయింట్ డైరెక్టర్ విజయ్‌కుమార్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతోనే కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. చేతివృత్తుల వారు ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా ఈ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. చేతివృత్తి కళాకారులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తమను సంప్రదించొచ్చన్నారు. కార్యక్రమంలో ఎగ్జిబిషన్ ఇన్‌చార్జి దశరథ్, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, తదితర ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

సీఐకి సత్కారం



సీఐ నర్సింహరాజుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కార్పొరేటర్లు ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీష్‌గౌడ్

బాలానగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): బాలానగర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింహరాజును బాలానగర్, ఫతేనగర్ కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాలసతీష్‌గౌడ్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సీఐని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అం దజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ప్రధానకార్యదర్శి మహ్మద్ ఖాజ, బాబ, నర్రాదేవేందర్‌రెడ్డి, నాగేందర్‌గౌడ్, వెంకటాచారి, ఎం.సుధాకర్, నాగరాజుగౌడ్, గౌతమ్, ఫతేనగర్ నుంచి సురేందర్ నాయుడు, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో...

బాలానగర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింహ్మారాజును హిందుస్థాన్ ఏరోనాటికల్స్ లిమిటెడ్(హెచ్ఏఎల్) కార్మిక నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ కర్క నాగరాజు ఆధ్వర్యంలో ఐఎన్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటపతి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పోలేపల్లి శ్రీకాంత్, వర్కర్స్ యూనియన్ కోశాధికారి కూతాడి కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగార్జున తదితరులు సీఐని శాలువాతో సత్కరించారు.

భాస్కర్‌రావుకు నివాళి



భాస్కర్‌రావుకు నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

బాలానగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): భాస్కర్‌రావు కార్మికులకు చేసిన సేవలను ఎన్నటికీ మరువలేమని సీపీఎం నాయకులు అన్నారు. భాస్కర్‌రావు వర్ధంతి సందర్భంగా బాలానగర్ డివిజన్ శ్రీనగర్‌లోని భాస్కర్‌రావు భవనంలో సీపీఎం సీనియర్ నాయకులు వీరయ్య, సాంబశివరావు, బాలానగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూల మాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యాదర్శి యం. శంకర్, సత్తయ్య, బాలానగర్ మండల కమిటీ సభ్యులు విజయలక్ష్మి, యాదగిరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పారామెడికల్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పారామెడికల్ కాలేజీల్లో పారామెడికల్ డిప్లొమా కోర్సుల అడ్మిషన్ల కోసం దరఖాస్తులు సమర్పించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని, అన్ని సర్టిఫికెట్లు జతపరిచి రూ. 100 చెల్లించి ప్యాటీ సెంటర్‌లోని హరిహర కళాభవన్ 4వ అంతస్తులో జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. తెలంగాణ మెడికల్ బోర్డు వెబ్‌సైట్ www.tgpmb.telangana.gov.in లో దరఖాస్తులు పొందవచ్చని, వీటిని ఈనెల 30వతేదీలోగా సమర్పించాలన్నారు.

ఈషా హోం స్కూల్‌పై ఆరోపణలను ఖండిస్తున్నాం

- విద్యార్థుల తల్లిదండ్రులు

పంజాగుట్ట, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కోయంబత్తూరులోని ఈషా ఫౌండేషన్, హోంస్కూల్‌లో చదువుతోపాటు సంస్కారం నేర్పుతున్నారని, గతంలో హోంస్కూల్‌లో స్వచ్ఛంద ఉపాధ్యాయురాలిగా పనిచేసిన మహిళ చేసిన ఆరోపణలు అవాస్తవమని, వాటిని ఖండిస్తున్నామని ఈషా హోంస్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులుగా తాము మాట్లాడుతున్నామని వారు అన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు జె.రాధిక, జీవీ.వినోద్, వంశీ, వి.రాధిక, పరిమళ తదితరులు మాట్లాడారు. తమ పిల్లలు చదువుతో పాటు సంస్కారం, ఆటలు, యోగా నేర్చుకుంటున్నారని అన్నారు. 2024లో ఓ స్వచ్ఛంద ఉపాధ్యాయురాలిని యాజమాన్యం విధుల నుంచి తొలగించడంతోనే ఆమె లేనిపోని ఆరోపణలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె హోం స్కూల్‌పై ఆరోపణలు చేయడంతో తమను బంధువులు, స్నేహితులు వాటి గురించి అడుగుతున్నారని, ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

31 మంది సెక్స్ వర్కర్లు, నలుగురు ట్రాన్స్‌జెండర్లకు నోటీసులు, విడుదల

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): కవ్విస్తూ, ప్రజలను ఆకర్షిస్తూ ప్రయాణికులు, వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్న 31మంది సెక్స్ వర్కర్స్, నలుగురు ట్రాన్స్‌జెండర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు. బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి కేపీహెచ్‌బీ బస్టాప్, మెట్రోస్టేషన్ ప్రాంతాల్లో కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి పోలీసులతో పాటు ఏహెచ్‌టీయూ, షీటీమ్స్ సంయుక్తంగా నాలుగు టీమ్స్ ఏర్పడి సుమారు 49 మంది పోలీస్ సిబ్బంది ఏక కాలంలో రైడ్ చేసి మొత్తం 35మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిపై ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేడంతో పాటు కూకట్‌పల్లి తహసీల్దార్ ఎదుట హాజరుపర్చినట్టు పేర్కొన్నారు. అనంతరం బీఎన్ఎస్ఎస్ చట్టం అనుసరించి నోటీసులు ఇచ్చి వదిలిపెట్టినట్టు తెలిపారు. ఈనెల మొదటి వారంలో కూడా ఈ తరహా రైడ్ చేసి 22 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. 10 లేదా 15 రోజులకోసారి రైడ్‌లు నిర్వహిస్తామని, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఇలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఏసీపీ తెలిపారు.

చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న బండి రమేష్, నాయకులు

బాలానగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లకు చెందిన 15 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 5 లక్షల 90 వేలు చెక్కులు కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అందజేశారు. బాలానగర్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడ పట్లోళ్ల నాగిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ లక్ష్మయ్య, గిట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు, కూకట్‌పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడిగా కృష్ణ



హైదర్‌నగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా జి.కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాప్రాలోని సీపీఐ కార్యాలయంలో గురువారం బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్-మల్కాజిరి జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ సమావేశంలో జి.కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, బీసీ హక్కుల సాధనసమితి రాష్ట్ర ఇన్‌చార్జి ఎన్.బాలమల్లేష్ హాజరయ్యారు.

రేపు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ కొండాపూర్ డివిజన్ పరిధిలోని చందానగర్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఈనెల 26న విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్టు డీఈ పి.యాదగిరి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ ఛైర్‌పర్సన్, టెక్నికల్, ఫైనాన్స్, కన్జ్యూమర్ అఫైర్స్ సభ్యులు హాజరవుతారన్నారు. వసంతగర్, హాఫీజ్‌పేట్, చందానగర్ సెక్షన్ల పరిధిలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బిల్లులు, ట్రాన్స్‌ఫార్మర్లు, కొత్త కనెక్షన్లు ఇతరత్రా ఏ సమస్య ఉన్నా సమావేశానికి హాజరై తక్షణమే పరిష్కరించుకునేందుకు ఇదొక మంచి అవకాశమన్నారు.

మంజూరు పత్రం అందజేత



లబ్ధిదారుడికి మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడకు చెందిన రమేష్‌బాబు వైద్యఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ.1.50 లక్షల మంజూరైంది. ఇందుకు సంబంధించిన మంజూరు పత్రాన్ని పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ గురువారం లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ పనుల పరిశీలన



పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ రాజూకాలనీ అంబేద్కర్ భవనం వీధిలో చేపట్టిన మంచినీటి పైప్‌లైన్ పనులు, సీసీ రోడ్డు పనులను గురువారం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి పరిశీలించారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు ఖాజ, పుష్పరాజ్, రంగంపేట్ శ్రీనివాస్ మదిరాజ్, నాగెందర్‌గౌడ్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



మందులు అందజేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్, వైద్యులు

ఫతేనగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో గురువారం మెడీస్టార్ ఆస్పత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి ఆస్పత్రి నిర్వాహకులు రూ. 10కే వైద్య పరీక్షలు చేస్తామని చెప్పడం అభినందనీయమన్నారు. ఆస్పత్రి నిర్వాహకులు కల్పిస్తున్న సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ సూచించారు. శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులు అందజేశారు.







దుకాణాల బంద్

మూసాపేటలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులకు నిరసనగా వ్యాపారులు తమ దుకాణాలను మూసేశారు. ఆయా ప్రాంతాల్లో రోడ్లు నిర్మానుష్యంగా మారాయి.



ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఎన్టీఆర్‌నగర్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ నిర్మించిన షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగేష్‌గౌడ్, భాగ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు.

- హైదర్‌నగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి)

దుండిగల్ ఠాణాను తనిఖీ చేసిన సీపీ మహంతి

దుండిగల్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): దుండిగల్ పోలీస్‌స్టేషన్‌ను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో పోలీసులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని, పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, అడిషనల్ డీసీపీ పురుషోత్తమ్, ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ సతీష్, ఎస్ఐలు శంకర్, రామ్మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



పోలీస్‌స్టేషన్ ఆవరణలో పోలీసులతో కలిసి మొక్కలను నాటుతున్న సీపీ అవినాష్ మహంతి

ఆన్‌లైన్‌లో ల్యాప్‌టాప్ ఆర్డర్ చేస్తే నాపరాయి వచ్చింది!

దుండిగల్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో ల్యాప్‌టాప్ ఆర్డర్ చేసిన వినియోగదారునికి వచ్చిన పార్శిల్ చూసి షాక్‌కు గురయ్యాడు. దుండిగల్ గ్రామానికి చెందిన బి.ప్రవీణ్ ఈనెల 21న అమేజాన్‌లో ల్యాప్‌టాప్ ఆర్డర్ చేశాడు. గురువారం పార్శిల్ రాగా అది విప్పి చూడగా అందులో నాపరాయి, పాత విరిగిపోయిన ల్యాప్‌టాప్ కీబోర్డు కనిపించడంతో ప్రవీణ్ కంగుతిన్నాడు. దీంతో దుండిగల్ పోలీసులకు ప్రవీణ్ ఫిర్యాదు చేయగా, అన్ని ఆధారాలతో సైబర్‌క్రైమ్‌లో ఫిర్యాదు చేయమని ఆయనకు సూచించారు.

దిమ్మెలతో సరి... సిగ్నల్స్ ఎప్పుడో మరి!



● నాలుగేళ్లు గడిచినా ట్రాఫిక్ సిగ్నల్స్‌కు నోచుకోని గాజులరామారం, మహదేవపురం చౌరస్తాలు

గత నాలుగు సంవత్సరాల క్రితం చౌరస్తాలో సిగ్నల్ ఏర్పాటుకు అధికారులు రోడ్డుకు ఇరువైపులా దిమ్మలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. ప్రతి సంవత్సరం సిగ్నల్స్‌ను ఏర్పాటు చేస్తామని చెబుతున్నారే గాని, నేటికీ ఓ కొలిక్కి రాలేదు. సిగ్నలింగ్ లేకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చౌరస్తాలో సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

గాజులరామారం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం డివిజన్‌లోని గాజులరామారం గ్రామం, మహదేవపురం చౌరస్తాల్లో సిగ్నల్స్ లేక గంటల తరబడి వాహనదారులు రోడ్లపైనే వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయంలో ఈ సమస్య తీవ్రంగా ఉంటోంది. కూకట్‌పల్లి నుంచి మహదేవపురం చౌరస్తా మీదుగా గాజులరామారం నుంచి షాపూర్ నగర్‌కు, షాపూర్‌నగర్ నుంచి గాజులరామారం మీదుగా దేవేందర్‌నగర్, కైసర్‌నగర్ నుంచి దుండిగల్ వరకు భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. గాజులరామారంలో ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడంతో వాహనదారులు తమ ఇష్టానుసారంగా వాహనాలను నడుపుతూ ప్రమాదాల బారిన పడి, ప్రాణాలు విడిచిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడే అధికారులు వచ్చి హడావుడి చేసి త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని చెబుతున్నారనే తప్ప శాశ్వతంగా పరిష్కరించడంలో విఫలవుతున్నారనే విమర్శలున్నాయి. గతంలో స్థానికులు ఈ ట్రాఫిక్ సమస్యపై పలు శాఖల అధికారులను కలిసి సమస్యను పరిష్కరించాలని వినతిపత్రాలను సమర్పించినా నేటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు.



గాజులరామారం చౌరస్తా

50 ఫీట్ల రోడ్డులోనే ప్రయాణం

మహదేవపురం చౌరస్తాలో 100 ఫీట్ల రోడ్డు వాహనదారులు ప్రయాణించేందుకు అందుబాటులో ఉన్నా 50 ఫీట్ల రోడ్డునే వాహనదారులు ఉపయోగించుకుంటున్నారు. మరో 50 ఫీట్ల రోడ్డును ఆక్రమించి వ్యాపారులు తమ వ్యాపార కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. దీంతో ఆ చౌరస్తాలో గంటల కొద్దీ ట్రాఫిక్‌తో వాహనాలు నిలుస్తుంటాయి. ఈ 50 ఫీట్ల రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని మహదేవపురం కాలనీ వాసులు సంబంధిత అధికారులకు వినతిపత్రం సమర్పించినా ప్రయోజనం లేకుండా పోయింది. మహదేవపురం చౌరస్తాలో కూడా 100 ఫీట్ల రోడ్డు అందుబాటులోకి తెచ్చి, సిగ్నల్ ఏర్పాటు చేస్తే ప్రజా రవాణాలకు అందుబాటులో ఉంటుందని కాలనీ వాసులు తెలుపుతున్నారు.



సగం వాడుకలో ఉన్న మహదేవపురం చౌరస్తా

దిమ్మలు వేశారు...గమ్మున ఉన్నారు



గాజులరామారం చౌరస్తాలో అధికారులు సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు రోడ్డుకు ఇరువైపులా దిమ్మలను ఏర్పాటు చేశారు. కానీ ఇంత వరకు ఎటువంటి పనులు మొదలుపెట్టలేదు. మహదేవపురం చౌరస్తాలో ఉదయం, సాయంత్రం సమయంలో ట్రాఫిక్ అధికంగా ఉంటుంది. అధికారులు ఈ రెండు చౌరస్తాలో సిగ్నల్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

\- దుగ్యాల ప్రసాద్, మహదేవపురం

సిగ్నల్స్ ఏర్పాటుకు ప్రపోజల్ ఉన్నది

గాజులరామారం చౌరస్తాలో సిగ్నల్స్ ఏర్పాటు కొరకు ప్రపోజల్ ఉన్నది. కానీ చౌరస్తా చిన్నగా ఉండడంతో రోడ్డు వెడల్పు చేసేందుకు పనులు జరుగుతున్నాయి. రోడ్డు వెడల్పు పనులు పూర్తయితే సిగ్నల్స్ ఏర్పాటు చేస్తాం.

\- జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ, శ్రీనివాసరావు

రోగులకు సకాలంలో వైద్యం అందించడమే లక్ష్యం



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్‌నగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని రోగులకు సకాలంలో వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆసుపత్రి ఇన్‌చార్జి డాక్టర్ నవనీత ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో వెల్లడించారు.

షాపూర్‌నగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి)

ఈ ఇంటర్వ్యూ

● **ఆసుపత్రికి ఎంతమంది రోగులు వస్తుంటారు? వైద్య సేవలు ఎలా అందిస్తారు?**

ప్రతీ రోజూ 100 నుంచి 150 మందికి వైద్య సేవలు అందిస్తున్నామని, స్లమ్ ఏరియాల నుంచి ఎక్కువగా రోగులు వస్తుంటారు. వారికి నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు.

● **ఆస్పత్రిలో వసతులు ఎలా ఉన్నాయి?**

ఆస్పత్రిలో అన్నీ వసతులు ఉన్నాయి. రోగుల సంఖ్యను బట్టి ఇన్ పేషెంట్లకు బెడ్‌లు పెంచితే బాగుంటుంది. నీటి వసతి, పారిశుద్యం, ల్యాబ్ సౌకర్యం బాగుంది.

● **మందులు, ఇంజక్షన్‌లు అందుబాటులో ఉన్నాయా?**

అన్ని మందులు, ఇంజక్షన్‌లు అందుబాటులోనే ఉన్నాయి. వారం రోజుల క్రితం మందుల కొరత ఉన్నది.

● **సిబ్బంది కొరత ఏమైనా ఉందా?**

రోగుల సంఖ్యకు తగిన విధంగా సిబ్బంది కొరత ఉన్నది. ఐదుగురు ఉండవలసి ఉండగా, కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారు. ఆస్పత్రిలో బెడ్‌ల సంఖ్య కూడా సరిపోవడం లేదు. వీటిని పెంచాలి.

● **ఏ రకాల జబ్బులతో ఎక్కువ పేషెంట్లు వస్తుంటారు?**

సీజనల్ వ్యాధులతో, గర్భిణీలు, కుక్కకాటుకు గురైన వారు వస్తుంటారు. షెడ్యూలు ప్రకారం ఒక్కొక్క రోజు, ఒక్కొక్క విధమైన వైద్యం అందిస్తామని, సాధారణ వ్యాధులకు ఒక రోజు, గర్భిణీ స్త్రీలకు, కుక్కకాటుకు ఒక్కొక్క ప్రత్యేక వైద్యం అందిస్తున్నామన్నారు.

● **ఆస్పత్రి విస్తరణ ఎంత వరకు వచ్చాయి.**

ప్రస్తుతం ఉన్న ఆస్పత్రి సరిపోవడం లేదు. ఆస్పత్రి పక్కనే ఉన్న ఖాళీస్థలంలో నూతన భవనం నిర్మించేందుకు కలెక్టర్, ఎమ్మెల్యేల నుంచి ప్రణాళికలు సిద్ధమైనా, భవన నిర్మాణంలో జాప్యం జరుగుతుంది. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత త్వరలో నూతన భవనాన్ని నిర్మించాలి.



● ఆకస్మిక తనిఖీలు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్నతాధికారులు పలు ప్రభుత్వరంగ శాఖల్లో గురువారం తనిఖీలు నిర్వహించారు. సబ్- రిజిస్ట్రరు కార్యాలయంలో డీఆర్‌జీ తనిఖీలు నిర్వహించి, కార్యాలయంలో జరుగుతున్న క్రయ విక్రయాల రిజిస్టేషన్లు, సిబ్బంది పనితీరు తెలుసుకున్నారు.

\- షాపూర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)



● కుంగిన మ్యాన్‌హోల్

నిత్య రద్దీగా ఉండే గాజులరామారం ప్రధాన రహదారి నుంచి మట్కాన్ గూడ వెళ్లే రోడ్డులో నాలుగు నెలల క్రితం మ్యాన్‌హోల్ కుంగి ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

\- షాపూర్‌నగర్ (ఆంధ్రజ్యోతి)

గుంతలమయంగా రోడ్లు పట్టించుకోని అధికారులు

జీడిమెట్ల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యంతో పలు బస్తీలు, కాలనీల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రోడ్ల దుస్థితి అధ్వానంగా ఉన్నా కనీసం పట్టించుకోవడానికి కూడా వీరికి తీరిక దొరకకపోవడం విచారకరం. స్థానికులు ప్రజావాణిలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కనీసం ఉలుకుపలుకు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఎక్కువ శాతం పేదలు నివసించే జగద్గిరిగుట్ట డివిజన్‌లోని అనేక బస్తీలలో రోడ్లు తవ్వి వదిలేశారు. ఇప్పటి వరకు రోడ్లు నిర్మాణం చేయకపోవడంతో గుంతల మయంగా మారిన రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రజాసమస్యలు పట్టించుకోవల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు మొహం చాటేస్తుండటంతో తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. జగద్గిరిగుట్ట ప్రాంతంలోని సీపీఐ కార్యాలయం వద్ద, వెంకటేశ్వనగర్ ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని స్థానికులు కోరుతున్నారు.



వెంకటేశ్వరనగర్ రోడ్ నంబర్ 13లో పరిస్థితి



జగద్గిరిగుట్ట సీపీఐ కార్యాలయం పక్కన రోడ్డు పరిస్థితి

పరిసరాల పరిశుభ్రతకు అధికారుల కృషి అవసరం

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నిజాంపేట్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలతో పాటు, పాలకులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ కొలన్ నీలారెడ్డి అధ్యక్షతన డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, ఇన్‌చార్జి కమిషనర్ దిలీప్‌కుమార్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. కార్పొరేషన్‌లోని చెత్తను ఎప్పటికప్పుడు తరలించే ఏర్పాట్లను చూడాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజల ఆగ్రహానికి గురికావలిసి వస్తుందన్నారు. అన్ని డివిజన్లలో ఓపెన్ జిమ్‌లు, పార్కులను నిర్వహించడంతో పాటు నూతన ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పార్కుల్లో హైమాస్ లైట్లను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. కాలనీల్లో సీసీ రోడ్లకు ప్యాచ్ వర్కులు పూర్తి చేయాలని, అలాగే ప్రగతినగర్ శ్మశానవాటికలో బోర్‌వెల్, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు. అర్హులైన 23మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైనవారు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్, డిప్యూటీతహశీల్దార్ ప్రభుదాస్, ఆర్ఐ నరేందర్ రెడ్డి, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



అధికారులు, నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులతో ఎమ్మెల్యే

అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా : కూన

షాపూర్‌నగర్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజలు, పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు గురువారం షాపూర్‌నగర్‌లోని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని, కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలపై అధికారులతో మాట్లాడి సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. నిధులు మంజూరు చేయించి, అభివృద్ధికి తోడ్పతానని వారికి హామీ ఇచ్చారు.



సంక్షేమ సంఘాల నాయకులతో శ్రీశైలంగౌడ్

స్కేటింగ్‌లో బ్రాహ్మణి చౌదరికి పసిడి పతకం



టి.బ్రాహ్మణి చౌదరి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): స్పీడ్ స్కేటింగ్‌లో టి.బ్రాహ్మణి చౌదరి పసిడి పతకంతో మెరిసింది. గురువారం కొంపల్లిలోని డీఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా జరిగిన స్పీడ్ స్కేటింగ్ పోటీల్లో బాలికల అండర్ 7-9 కేటగిరీలో బ్రాహ్మణి (డీపీవీ పబ్లిక్ స్కూల్) స్వర్ణం నెగ్గగా, హేమాన్య (యూరో స్కూల్) రజతం, అక్షయ (డీఆర్ఎస్ఐఎస్) కాంస్యం సాధించారు. విజేతలకు డీఆర్ఎస్ పాఠశాల డైరెక్టర్లు ఎకే అగర్వాల్, సంజయ్ అగర్వాల్ పతకాలు ప్రదానం చేశారు.

వచ్చే నెల 4 నుంచి అంధుల క్రికెట్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): వచ్చే నెల 4వ తేదీ నుంచి ఇన్‌క్రెడిబుల్ ఇండియా అంధుల చాలెంజర్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని శాట్ మాజీ ఛైర్మన్, తెలంగాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం డీజీపీ జితేందర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంధుల అభివృద్ధి సంఘం కార్యదర్శి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. ఇక, అంబర్‌పేటలోని వాటర్ వర్క్స్ గ్రౌండ్‌లో వచ్చే నెల 4 నుంచి 7వ తేదీ వరకు ఈ పోటీలు జరగనున్నాయి.



జితేందర్‌కు ఆహ్వాన పత్రిక ఇస్తున్న వెంకటేశ్వర్ రెడ్డి



పతకంతో శివాని

స్విమ్మర్ శివానికి 'స్వర్ణం'

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి):స్పోర్ట్స్ ఫర్ ఆల్ (ఎస్ఎఫ్ఏ) చాంపియన్‌షిప్‌లో బాలికల అండర్-14 స్విమ్మింగ్ పోటీల్లో క్ర్రా శివాని పసిడి పతకంతో మెరిసింది. గురువారం గచ్చిబౌలి స్విమ్మింగ్ స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో బటర్‌ఫ్లయ్ విభాగంలో శివాని (జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్) ప్రథమ స్థానంలో నిలిచింది. వాలీబాల్ బాలుర అండర్-12 పోటీల్లో విజ్ఞాన్స్ స్కూల్ ట్రోఫీ కైవసం చేసుకుంది. బాలుర 100 మీటర్ల ఫ్రీస్టయిల్ ఈత పోటీల్లో జోర్డాన్ డొమినిక్ (సేజ్ ఇంటర్నేషనల్ స్కూల్) స్వర్ణం సాధించాడు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి క్యారం పోటీలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణ సీనియర్ ఓపెన్ ర్యాంకింగ్ క్యారం టోర్నమెంట్‌ను ఈనెల 25 నుంచి 28 వరకు నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి శోభన్ రాజ్ తెలిపారు. గొల్లూరులోని సీబీఆర్ ఇండోర్ స్పోర్ట్స్ హాల్‌లో ఈ పోటీలు మూడ్రోజుల పాటు నిర్వహించనున్నామని చెప్పారు.

సస్పెన్షన్‌ను వ్యతిరేకిస్తూ ఫిర్యాదు

నిజాంపేట్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): బీజేపీ పార్టీ సిద్ధాంతాలతో గత నాలుగు సంవత్సరాల నుంచి పార్టీ అభివృద్ధికి నిజాంపేట్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న నాపై కొందరు కక్ష పూరితంగా ఎలాంటి నోటీసులు, విచారణ జరపకుండా సస్పెండ్ చేశారని, బీజేపీ రాష్ట్ర క్రమ శిక్షణ సంఘ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ధర్మారావుకు నిజాంపేట్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ వరంగల్‌లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, మరో ముగ్గురు గ్రామ కమిటీ అధ్యక్షులు నాపై విచారణ జరపకుండా సస్పెండ్ చేశారని, నిజాంపేట్ కార్పొరేషన్‌లోని గత మూడు నెలల నుంచి నలుగురిని సస్పెండ్ చేయడం వల్ల పార్టీ నష్టపోతుందని, ధర్మారావుకు సతీష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నల్ల జయ శంకర్, అరుణ్ రావు, చందూ, ముఖేష్, శ్యామ్‌కుమార్ రెడ్డి, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే ధర్మారావుకు వినతి పత్రం అందజేస్తున్న ఆకుల సతీష్

ఏఎన్ఎం అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాల, గిరిజన వసతి గృహాల్లో ఏఎన్ఎం (ఔట్‌సోర్సింగ్) పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సర్టిఫికెట్లను ఈ నెల 25, 26 తేదీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం లో పరిశీలిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

గత ఏడాది హైదరాబాద్ జిల్లాలోని గిరిజన వసతి గృహాల్లో ఏఎన్ఎం పోస్టులపై ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు మాత్రమే హాజరు కావాలన్నారు. అభ్యర్థుల నివాసం, కులం, స్టడీ, బోనఫైడ్, విద్యార్హతలు తదితర సర్టిఫికెట్స్ ఒరిజినల్, జిరాక్స్ కాపీలను తీసుకురావాలని సూచించారు.

ఈషాహోం స్కూల్‌పై ఆరోపణలను ఖండిస్తున్నాం

● విద్యార్థుల తల్లిదండ్రులు

పంజాగుట్ట, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కోయంబత్తూరులోని ఈషా ఫౌండేషన్, హోంస్కూల్‌లో చదువుతోపాటు సంస్కారం నేర్పుతున్నారని, గతంలో హోం స్కూల్‌లో స్వచ్ఛంద ఉపాధ్యాయురాలిగా పనిచేసిన మహిళ చేసిన ఆరోపణలు అవాస్తవమని, వాటిని ఖండిస్తున్నామని ఈషా హోం స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులుగా తాము మాట్లాడుతున్నామని వారు అన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు జె.రాధిక, జీవీ.వినోద్, వంశీ, వి.రాధిక, పరిమళలు మాట్లాడారు. తమ పిల్లలు చదువుతో పాటు సంస్కారం, ఆటలు, యోగా నేర్చుకుంటున్నారని అన్నారు. 2024లో ఓ స్వచ్ఛంద ఉపాధ్యాయురాలిని యాజమాన్యం విధుల నుంచి తొలగించడంతోనే ఆమె లేనిపోని ఆరోపణలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె హోం స్కూల్‌పై ఆరోపణలు చేయడంతో ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

అండర్ బ్రిడ్జిలో నిలిచిన నీరు

● రాకపోకలు బంద్

● పట్టించుకొని అధికారులు

చందానగర్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రయత్నం చేయ్యడంలేదని శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుడు మారబోయిన రవియాదవ్ అన్నారు. లింగంపల్లి, చందానగర్ రైల్వే అండర్ బ్రిడ్జిలను గురువారం పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు నీరు చందనగర్ రైల్వే అండర్ బ్రిడ్జి నిండిపోయింది. దీంతో ఐదు నెలల నుంచి పాపిరెడ్డికాలనీ, సందయ్య నగర్, రాజీవ్ గృహకల్ప, స్వగృహ వాసులు చందానగర్ వెళ్లాలంటే లింగంపల్లి అండర్ బ్రిడ్జి నుంచి వెళ్లాల్సి వస్తుందన్నారు. లింగంపల్లి అండర్‌బ్రిడ్జి కూడా అర్థాంతరంగా పనులు నిలిచిపోవడంతో వివిధ కాలనీ వాసులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐదు నెలల నుంచి చందానగర్ అండర్ బ్రిడ్జి లో నిండిపోయిన నీటిని తొలగించేందుకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమయం లేదా అని ప్రశ్నించారు. ప్రజలు సమస్యలతో సతమతం అవుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.

లింగంపల్లి అండర్ బ్రిడ్జి పనులు నిలిచిపోవడంతో రాకపోకల సమయంలో గంటల తరబడి వాహనదారులు నిరీక్షించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చందానగర్ అండర్ బ్రిడ్జిని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మారబోయిన రవియాదవ్

పారా మెడికల్ డిప్లొమా కోర్సులకు దరఖాస్తులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పారామెడికల్ కాలేజీల్లో పారా మెడికల్ డిప్లొమా కోర్సుల అడ్మిషన్ల కోసం దరఖాస్తులు సమర్పించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చునని, అన్ని సర్టిఫికెట్లు జతపరిచి వంద రూపాయల నగదు చెల్లించి ప్యాటీ సెంటర్‌లోని హరిహర కళాభవన్ 4వ అంతస్తులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. తెలంగాణ మెడికల్ బోర్డు వెబ్‌సైట్ www.tgpmb.telangana.gov.in నుంచి దరఖాస్తులను పొందవచ్చునని, వీటిని ఈనెల 30వ తేదీలోగా సమర్పించాలని కోరారు.